వరంగల్‌కు చేరిన ప్రత్యేక రైళ్లు

ఖిలావరంగల్, ఫిబ్రవరి 21: మేడారం సమ్మక్క-సారలమ్మ తల్లుల దర్శనానికి దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లు నడుపుతున్నది. నిజామాబాద్, బల్లార్ష, సికింద్రాబాద్ నుంచి మేడారం జాతరకు వచ్చే భక్తుల కోసం ఏర్పాటు చేసిన రైళ్లు బుధవారం వరంగల్ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నాయి. స్టేషన్ నుంచి భక్తులు ఆర్టీసీ బస్సులో జాతరకు తరలివెళ్లారు. ఆర్పీఎఫ్, జీఆర్పీ సిబ్బంది బందోబస్తు చేపట్టారు.

సమన్వయంతో పనిచేయాలి
సీపీ అంబర్ కిశోర్ ఝా

సుబేదారి, ఫిబ్రవరి 21 : మేడారం జాతర విజయవంతం చేసేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని జాతర ట్రాఫిక్ ఇన్‌చార్జి, వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు. బుధవారం జాతరకు వెళ్లే ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్‌ను పరిశీలించారు. సెక్టార్ అధికారులతో మాట్లాడారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతర ముగింపు వరకు రాత్రింబవళ్లు అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఎల్కతుర్తి : దామెరలో సారలమ్మను గద్దెకు తీసుకెళ్తున్న పూజారులు, భక్తులు

శాయంపేట : సారలమ్మను పెట్టెలో గద్దెపైకి తీసుకెళ్తున్న పూజారి అమ్మ ధర్మయ్య

కరీమాబాద్ : ఉర్సు నుంచి సారలమ్మతో తరలివెళ్తున్న జాతర చైర్మన్, కార్పొరేటర్లు, పూజారులు, శివసత్తులు

మడికొండ : అమ్మవారిపేటకు సారలమ్మను తీసుకొస్తున్న పూజారులు

నల్లబెల్లి: మద్దిమేడారానికి పట్టువస్త్రాలు తీసుకొస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ సుదర్శన్, అధికారులు

మినీ మేడారాల్లో భక్తజన సందడి

- గద్దెలకు చేరిన సారలమ్మ
- అగ్రంపహాడ్‌కు భారీగా తరలివచ్చిన జనం
- జాతరల్లో మొక్కులు చెల్లించిన భక్తులు

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్, ఫిబ్రవరి 21 : వరంగల్, హనుమకొండ జిల్లాలోని మినీ మేడారం జాతరలు భక్తజనంతో కిటకిటలాడాయి. అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ జాతర జనసందోహంగా మారింది. బుధవారం భక్తులు భారీగా తరలివచ్చారు. అగ్రంపహాడ్ సారలమ్మ పూజారి గోనెల వెంకన్న ఇంట్లో పూజారులు గోనెల సారంగపాణి, గోనెల రవీందర్, గుల్లపల్లి సాంబశివ రావు, సహాయ పూజారులు ఉడుతనబోయిన గోవర్ధన్, రేగుల సునీత, సిరిపురి శారద ప్రత్యేక పూజాలు చేశారు. సారలమ్మ తల్లిని డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య గోనెల వెంకన్న గద్దెపై ప్రతిష్ఠించారు. సారలమ్మ గద్దెపై కొలువు తీరడంతో మహా జాతర తొలి ఘట్టం ప్రారంభమైంది. అనంతరం భక్తులు అమ్మవారికి మొక్కులు సమర్పించారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, ఏసీపీ కిశోర్‌కుమార్, వరంగల్ సహాయ కమిషనర్ సునీత, ఈవో శేషగిరి, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి, సీఐలు సంతోష్, రవి రాజు, జాతర కమిటీ చైర్మన్ శీలం రమేశ్ పాల్గొన్నారు. కాగా, సారలమ్మ తల్లికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మొక్కలు చెల్లించారు. అలాగే, ములుకనూరు, కొత్తకొండ గ్రామాల్లో బుధవారం సాయంత్రం సారలమ్మ తల్లి గద్దెకు చేరుకుంది. శివసత్తుల నృత్యాలు, డప్పు చప్పుళ్ల మధ్య సారలమ్మ తల్లిని వనం నుంచి మేడారం కోయ పూజారులు గద్దెకు తీసుకువచ్చారు. జాతర ఏర్పాట్లను ఎంపీపీ జక్కుల అనిత, జడ్పీటీసీ వంగ రవి పర్యవేక్షించారు. ఆలయ చైర్మన్లు మాడుగుల వీరేశం, పూదరి రవీందర్ భక్తులకు సదుపాయాలు కల్పించారు. అలాగే, ఎల్కతుర్తి మండలంలోని దామెరలో పూజారి మద్దె భూమయ్య ఆధ్వర్యంలో పగిడిద్ద రాజును, మద్దె కొండయ్య సారలమ్మను ఊరేగింపుగా గద్దెకు తీసుకొచ్చారు. జాతర కమిటీ చైర్మన్ ఠాకూర్ రాంసింగ్ ఉన్నారు. అలాగే, శాయంపేట మండలంలోని జోగంపల్లి జాతరలో పెద్దకోడెపాక గ్రామంలో అమ్మ ధర్మయ్య ఇంటి నుంచి మేడారం నుంచి వచ్చిన పూజారులు సారలమ్మ తల్లిని గద్దెల వద్దకు చేర్చారు. జాతర చైర్మన్ అబ్బు ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు. వరంగల్ ఉర్సులోని కోడూరి వారి ఇంటి నుంచి బుధవారం అమ్మవార్ల ప్రతిమలను ఊరేగింపుగా అమ్మవారిపేట జాతర స్థలానికి తీసుకెళ్లారు. చైర్మన్ కోడూరి భిక్షపతి ఆధ్వర్యంలో వైభవంగా వనదేవతల ఊరేగింపు నిర్వహించారు. అలాగే, రాత్రి వేళ సారలమ్మను దామెరగుట్ట నుంచి పోలీసుల బందోబస్తు మధ్య వడ్డె బొరిశెట్టి శ్యామ్ తీసుకొచ్చి గద్దెపై ప్రతిష్ఠించారు. నల్లబెల్లి మండలం మద్దిమేడారంలో సారలమ్మ, జంపన్న కొలువయ్యారు. తహసీల్దార్ రాజేశ్, ఏసీపీ కిరణ్‌కుమార్ పర్యవేక్షణలో సాయంత్రం 5 గంటలకు మండలంలోని గాంధీనగర్ నుంచి పూజారి ధర్మపురి సువర్ణ 15 కిలో మీటర్ల కాలినడకన శివసత్తుల పూనకాల మధ్య సారలమ్మతోపాటు పగిడిద్దరాజు, గోవిందరాజును తీసుకొచ్చి మల్లెపూల గుట్ట మద్దిమేడారంలోని గద్దెలపై ప్రతిష్ఠించారు. సారలమ్మ ఆగమనంతో వనదేవతల జాతరకు అంకురార్పణ జరిగింది. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గాదె సుదర్శన్, రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సైనైనాల నగేశ్, మాజీ సర్పంచ్ గోనె శ్రీదేవి, ఎండోమెంట్ అధికారి భిక్షమాచారి, ఏడాకుల సంపత్‌రెడ్డి, ఆర్ఐ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. మేడెపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.

ఆత్మకూరు : అగ్రంపహాడ్‌లో అమ్మవార్లను దర్శించుకుంటున్న భక్తులు

ఆత్మకూరు : సారలమ్మ తల్లిని గద్దెకు తీసుకువస్తున్న పూజారులు

నా హయాంలోనే జోగంపల్లి జాతర అభివృద్ధి
ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

మొక్కులు చెల్లిస్తున్న సిరికొండ మధుసూదనాచారి

శాయంపేట, ఫిబ్రవరి 21 : మండలంలోని జోగంపల్లి జాతర తన హయాంలోనే అభివృద్ధి చెందిందని, ఇప్పుడు పైసా పెట్టని దుస్థితి ఉందని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. మండలంలోని జోగంపల్లి జాతరలో గద్దెలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తాను స్పీకర్‌గా ఉన్న సమయంలోనే జోగంపల్లి జాతరను అభివృద్ధి చేసినట్లు గుర్తు చేశారు. అమ్మవార్ల గద్దెల చుట్టూ సీసీతో పాటు ప్రాంగణం ప్రహరీ నిర్మించి, భక్తులకు సౌకర్యాలు సమకూర్చినట్లు తెలిపారు. సమ్మక్క-సారలమ్మ దయతో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపిందన్నారు. పీఏసీఎస్ డైరెక్టర్ బగ్గి రమేశ్, మాజీ మండలాధ్యక్షుడు గుర్రం రవీందర్, సిరికొండ యువసేన జిల్లా నాయకుడు బేరుగు రాకేశ్ పాల్గొన్నారు.

మంచి పోలీస్‌గా ఎదగాలి : సీపీ అంబర్ కిశోర్ ఝా

మడికొండ, ఫిబ్రవరి 21: ప్రతి ఒక్కరూ మంచి పోలీస్‌గా ఎదగాలని, పోలీస్ కొలువు సాధించినందుకు గర్వపడాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. మడికొండలోని సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో స్టయిఫండరీ ట్రైనీ కానిస్టేబుల్స్ (సివిల్) శిక్షణ తరగతులను బుధవారం ఆయన జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సెంటర్‌లో మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలకు చెందిన 201 మంది ట్రైనీ కానిస్టేబుళ్లు శిక్షణ పొందనున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కానిస్టేబుళ్లుగా ఎంపికైన వారికి సీపీ శుభాకాంక్షలు తెలిపారు. తొమ్మిది నెలలపాటు సాగే ఈ శిక్షణలో అన్ని విషయాలు తెలుసుకోవాలని సూచించారు. అనంతరం సీపీ చేతులమీదుగా పోలీస్ వాచకాలను అందజేశారు. కార్యక్రమంలో సీటీసీ ప్రిన్సిపాల్ రాగ్యానాయక్, వైస్ ప్రిన్సిపాల్ రమణబాబు, ఆర్ఐ ఉదయ భాస్కర్, ఇన్‌స్పెక్టర్ రవికుమార్, మడికొండ ఇన్‌స్పెక్టర్ ప్రతాప్, సీటీసీ ఎస్సైలు లలిత, రాజు, హరికృష్ణ, రణధీర్, విఠల్, సతీశ్, ఏఎస్సై నర్సయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సీపీ

శిక్షణను ప్రారంభించిన రాచకొండ సీపీ

కరీమాబాద్: మామునూరులోని 4వ బెటాలియన్‌లో ఏర్పాటు చేసిన కానిస్టేబుళ్ల శిక్షణను రాచకొండ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్‌జోషి ప్రారంభించారు. రాచకొండ కమిషనరేట్‌కు నూతనంగా ఎంపికైన 300 మంది కానిస్టేబుళ్లకు సంబంధించిన తొమ్మిది నెలల శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విధులు సమర్థవంతంగా నిర్వర్తించేలా శిక్షణ పొందాలన్నారు. కార్యక్రమంలో కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డి, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

దవాఖానకు క్షతగాత్రుడి తరలింపు

ఆత్మకూరు/దామెర, ఫిబ్రవరి 21 : వరంగల్‌కు చెందిన వెంకన్న ద్విచక్రవాహనంపై మేడారం వెళ్లి తిరిగి వస్తుండగా, మండలంలోని కటాక్షపురం సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో వెంకన్నకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న దామెర ఎస్సై కొంక అశోక్ అక్కడికి చేరుకుని క్షతగాత్రుడిని 108 అంబులెన్స్ ద్వారా వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు.

జాగిలానికి గౌరవ వందనం చేస్తున్న పోలీసులు

పోలీసు జాగిలానికి నివాళి

సుబేదారి, ఫిబ్రవరి 21 : మృతి చెందిన జాగిలానికి బుధవారం వరంగల్ పోలీసు కమిషనరేట్ అధికారులు నివాళులర్పించారు. డాగ్ స్క్వాడ్ విభాగంలో ఎనిమిదేళ్లుగా హ్యాండ్లర్ యాకరాజు పర్యవేక్షణలో సేవలందించిన స్నిఫర్ జాగిలం(స్వీటీ) అనారోగ్యంతో గత రాత్రి మృతి చెందింది. జాగిలానికి సీపీ అంబర్ కిశోర్ ఝా, ఇతర అధికారులు గౌరవ వందనం చేశారు.

డ్రోన్ తగిలి ఆపరేటర్‌కు గాయాలు

ఖానాపురం, ఫిబ్రవరి 21: వరి పొలానికి పురుగుల మందు పిచికారీ చేయబోతుండగా ప్రమాదవశాత్తు డ్రోన్ ఫ్యాన్ రెక్కలు తగిలి పెద్దమ్మగడ్డ గ్రామానికి చెందిన డ్రోన్ ఆపరేటర్ కొమ్మిడి నర్సిరెడ్డి కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. పెద్దమ్మగడ్డ శివారులో బుధవారం ఓ రైతు పొలంలో డ్రోన్‌లో పురుగుల మందు నింపి రిమోట్‌తో ఆపరేట్ చేసే క్రమంలో అదుపు తప్పి ఫ్యాన్ రెక్కలు కాలికి తాకాయి. దీంతో అతడికి తీవ్ర గాయాలు కాగా, చికిత్స కోసం వరంగల్‌కు తరలించారు.

పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఏసీపీ

నల్లబెల్లి, ఫిబ్రవరి 21: స్థానిక పోలీస్‌స్టేషన్‌ను నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సమస్యలు తెలుసుకొని రికార్డులను పరిశీలించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని సిబ్బందికి సూచించారు. మద్దిమేడారం, టేకుల మేడారం జాతరల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఎస్సై నైనాల నగేశ్‌కు సూచించారు.


దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

గీసుగొండ, ఫిబ్రవరి 21 : ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం రైతులను మోసం చేసిందని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మచ్చాపురం స్టేజీ వద్ద బుధవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 2022లో రైతులతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని కేంద్రం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజయ్య, కుమారస్వామి, రవీందర్, సురేశ్, రామారావు, సాయి, అనిల్ పాల్గొన్నారు.

'కాంగ్రెస్ నాయకుల తీరు సరికాదు'

నడికూడ, ఫిబ్రవరి 21 : మండలంలో నిర్మించిన నూతన పంచాయతీ, మహిళా భవనాల్లో లోపాలు ఉన్నాయనే కాంగ్రెస్ నాయకుల ఆరోపణలను మాజీ సర్పంచ్ ఊర రవీందర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు ఒక ప్రకటనలో ఖండించారు. గతంలో గ్రామాల్లో బురద రోడ్లు కనిపించేవని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి 14 గ్రామాల్లో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేశారని పేర్కొన్నారు. జీపీ నిధులతోనే ట్రాక్టర్లు, వీధి లైట్లు కొనుగోలు చేసినట్లు తెలిపారు. గ్రామ అధ్యక్షుడు నారగాని శ్రీనివాస్, నెమురుగొమ్ముల ప్రభాకర్‌రావు, కిన్నెర మణి, ఊర సతీశ్‌రావు, కొక్కిరాల దేవేందర్‌రావు పాల్గొన్నారు.

'ఎస్వీఎస్'లో ఉద్యోగాలకు ఎంపిక

ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ రఘు

హసన్‌పర్తి, ఫిబ్రవరి 21: భీమారంలోని ఎస్వీఎస్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్‌లో బుధవారం ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో ఇంజినీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న యామిని, హేమంత్, నందిని, ప్రవళిక, అఖిల, నమిత జెన్‌ప్యాక్ట్ కంపెనీలో ఉద్యోగాలకు ఎంపికైనట్లు చైర్మన్ డాక్టర్ ఎర్రబెల్లి తిరుమల్‌రావు తెలిపారు. తమ కళాశాలలో చదివిన విద్యార్థులు మంచి ప్యాకేజీతో ఉద్యోగాలు సాధించినట్లు ఆయన చెప్పారు. కష్టపడి చదివిన ప్రతి విద్యార్థికీ మంచి కంపెనీలో ఉద్యోగాలు వస్తాయని సూచించారు. అనంతరం చైర్మన్‌తోపాటు ప్రిన్సిపాల్ డాక్టర్ బీ రఘు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సీహెచ్ సుశాంత్ ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

పన్నుల మేళాతో సమస్యలు పరిష్కారం

వరంగల్, ఫిబ్రవరి 21 : పన్నుల మేళాలో వస్తున్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తున్నామని అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్ అన్నారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలో ఇంటి, నల్లా పన్నులు, ఇంటి నంబర్ల కేటాయింపు, పేరు మార్పిడీ, ఖాళీ స్థలాలకు పన్ను మదింపు తదితర సమస్యలపై దరఖాస్తులు ఇచ్చారు. కాజీపేట, కాశీబుగ్గ సర్కిళ్ల పరిధిలో 12 దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. సూపరింటెండెంట్ అనిల్, సీనియర్ అసిస్టెంట్ ఇజ్రాయిల్ పాల్గొన్నారు.

ఎస్సై విజయ్‌కుమార్‌కు డీజీపీ అభినందనలు

సుబేదారి, ఫిబ్రవరి 21 : ఆలిండియా పోలీసు డ్యూటీ మీట్‌లో గోల్డ్ మెడల్ సాధించిన వరంగల్ పోలీసు కమిషనరేట్ ఎస్సై విజయ్‌కుమార్‌ను డీజీపీ రవిగుప్తా అభినందించారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో విజయ్‌కుమార్‌ను డీజీపీ శాలువాతో సన్మానించి, గోల్డ్ మెడల్ అందజేశారు.

నిబంధనల మేరకే సేవలందించాలి: కలెక్టర్

ఖిలావరంగల్, ఫిబ్రవరి 21: జిల్లాలోని ప్రైవేట్ హాస్పిటళ్లు తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకొని, నిబంధనల మేరకే సేవలందించాలని కలెక్టర్ పీ ప్రావీణ్య సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ రిజిస్ట్రేషన్ యాక్ట్ కింద ప్రైవేటు హాస్పిటల్ అప్రూవల్, మెటర్నల్ డెట్ సర్వేలెన్స్ రిపోర్టుపై సమీక్షించారు. ఆరు క్లినిక్‌లు, హాస్పిటళ్లకు ఆమోదం తెలిపినట్లు ఆమె చెప్పారు. గర్భిణులకు అవగాహన కల్పించి మాతాశిశు మరణాలు జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో సాధారణ ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించాలన్నారు. సమీక్షలో డీఎంహెచ్‌వో వెంకటరమణ, డిప్యూటీ డీఎంహెచ్‌వోగోపాలరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

రేపు విద్యా సంస్థలకు సెలవు

మేడారం జాతర సందర్భంగా శుక్రవారం విద్యాసంస్థలకు సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ పీ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు.

అక్షర చిట్‌ఫండ్స్ చైర్మన్ శ్రీనివాస్‌రావు అరెస్ట్

సుబేదారి, ఫిబ్రవరి 21 : అక్షర చిట్‌ఫండ్ సంస్థ చైర్మన్ పేరాల శ్రీనివాస్‌రావు, ఇద్దరు డైరెక్టర్లు సూరినేని కొండల్‌రావు, ఉప్పుల రాజేందర్‌ను బుధవారం కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లా సీతారాంపూర్‌కు చెందిన శ్రీరామ్ వెంకట్‌రెడ్డి అక్షర చిట్‌ఫండ్ సంస్థ లో రూ.7 లక్షలు చిట్టీ వేశాడు. గడువు ముగిసినా డబ్బులు ఇవ్వకపోవడంతో బాధితుడు కరీంనగర్ వన్ టౌన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో పోలీసులు అక్షర చిట్‌ఫండ్ సంస్థ యాజమాన్యం పై చర్యలు చేపట్టారు. సంస్థ చైర్మన్, ఇద్దరి డైరెక్టర్లను అరెస్ట్ చేసి 14రోజుల రిమాండ్‌కు తరలించారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్షర చిట్‌ఫండ్ సంస్థకు 54 బ్రాంచ్‌లు ఉన్నాయి. సుమారు 800పైగా మందికి యాజమాన్యం చిట్టీ డబ్బులు ఇవ్వాలి. కాగా, డబ్బులు ఇవ్వకుండా ఖాతాదారులను ఇబ్బందులకు గురి చేయడంతో సుబేదారి పోలీస్ స్టేషన్‌తో పాటు పలు చోట్ల యాజమాన్యంపై కేసులు నమోదయ్యాయి. ఇటీవల బాధితులు హనుమకొండ నక్కలగుట్టలోని సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు.

బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయం

గిర్మాజీపేట, ఫిబ్రవరి 21: బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ స్టేషన్‌రోడ్‌లోని మహేశ్వరి గార్డెన్‌లో 446 మంది షాదీముబారక్, కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు బుధవారం ఆమె రూ. 4.46 కోట్ల విలువైన చెక్కులను వరంగల్ కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అట్టడుగు వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎన్నికల కోడ్ సమీపిస్తున్న తరుణంలో అధికారులు ఎంతో కష్టపడి సకాలంలో లబ్ధిదారులకు చెక్కులు అందేలా కృషి చేశారని ప్రశంసించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్త్రీ, శిశు, వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఒక విద్యార్థినికి 4జీ స్మార్ట్‌ఫోన్, ఎకనామికల్ సపోర్ట్ స్కీం కింద ఉపాధి అవకాశాల కోసం ఇద్దరు దివ్యాంగ విద్యార్థినులకు రూ. 50 వేల చొప్పున లక్ష రూపాయలు అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్ అహ్మద్, ఖిలావరంగల్ తహసీల్దార్ నాగేశ్వరరావు, డీడబ్ల్యూవో ఎం శారద, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చెక్కులు అందజేస్తున్న మంత్రి సురేఖ, కలెక్టర్

అర్హులందరికీ పథకాలు

గీసుగొండ, ఫిబ్రవరి 21 : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని 38 మంది లబ్ధిదారులకు బుధవారం కోనాయిమాకుల రైతు వేదికలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాహ ముహూర్తం పెట్టుకోగానే కల్యాణలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపీడీవో కృష్ణవేణి, ఎంపీపీ భీమగాని సౌజన్య పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Jammikunta Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to Barige Bhaskar, S/o: Erraiah, Age: 32 years, Occ: Agriculture, R/o: H.No. 2-20/4, Gatlanarsingapur village Bheemadevarapally mandal of Hanamakonda dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages, Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 4 from the date of this notice otherwise, Later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

All that the house with open place admeasuring to an extent of 2-20/4, to an extent of 299.00 square yards OR 250.00 square meters, Cement sheet roof plinth area 624.34 Square feets, L&B Plinth area 41.25 square feets, within the boundaries bounded on: North: House of Mukkera Kanukamma, South: House of Sanga Kumaraswamy. East: House of Sanga Kumaraswamy, West: Kothakonda Main Road, is situated Gatlanarsingapur village Bheemadevarapally mandal of Hanamakonda dist.

Date: 21-02-2024

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

NOTICE

On behalf of my client Smt. Podduku Anita Daniel W/o. P.Daniel Kumar (D/o. Late T.Ebenezer), age 54 years, Occ: Household, R/o. presently residing at H.No.8-30-15, Hemanagar Colony, Chilukanagar, Uppal, R.R. District I hereby give this notice that my client has is the absolute owner and possessor of the eastern part of H.No. 3-4-116/1 situated at Sudhanagar, Hanamkonda city and the western part of the house is owned by her brother. My client reliably came to know that her brother is offered to alienate his half part of house to my client, but now intending to sell to others. My client hereby notify to the aspiring purchasers that my client shall have first choice to purchase the western portion of house from her brother. Therefore my client hereby warn the aspiring buyers not to venture to purchase the western portion of the house.

SCHEDULE OF HOUSE

H.No. 3-4-116 situated at Sudhanagar, Hanamkonda City & District, bears the following boundaries:1. East: H.No. 3-4-117 of Mamidala M.Laxmi, West: H.No. 3-4-115 of K.Ramalaxmi, North: 25'-00" wide Road, South: Municipal Drain.

Sd/- J.Jeevarathnam, Advocate
Mandi Bazar, Warangal
Cell: 0885414866

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★ఈ రోజే ఇల్లు కట్టుకోవచ్చు-కాటేజ్/గెస్ట్‌హౌజ్/కొరకు 1 గజం రూ॥ 3000/- మాత్రమే. నేషనల్ హైవే (వరంగల్) కు 2 కి.మీ., యాదగిరి గుట్టకు 4 కి.మీ., ఇండ్ల మధ్యలో - లిమిటెడ్ ప్లాట్లు A. ప్రవీణ్ 9581478475
NTW-000

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

WANTED

jobs Apply Now!

★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All

CHANGE OF NAME

I, the under signed **BOPPISHETTI SULOCHANA** (New Name) previously called **BOBBISHETTI SULOCHANA** (Old Name) and Residing at Flat No. C4, Ganesh Apartments, KLN Reddy Colony, Hanamkonda, Hanumakonda District-506001 T.S, India., and solembly declare.

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
DPO శాఖ, హన్మకొండ జిల్లా, లీడ్ జిల్లా ఆఫీస్ : వరంగల్

స్వాధీనతా ప్రకటన
రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, DPO శాఖ హన్మకొండ జిల్లా** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002